MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com



వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments

Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

Happy 75th Independence Day

# క్రైమ్ మిర్రర్

Voice of Anti Corruption

తెలంగాణ జిల్లాలు

ఆదివారం 14-06-2025 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

## లోడింగ్ పాయింటా...

# కలెక్షన్ పాయింటా?



క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి

డీడీలు చెల్లించినా అదనపు వసూళ్ల ఆరోపణలు

బెగులూర్-1 లో క్వారీ యాజమాన్యం ఇష్టారాజ్యం

లారీ యజమానులపై భారీ ఆర్థిక భారం

లారీ యజమానులపై అదనపు భారం మోపడం అన్యాయం : గోల్కొండ కిరణ్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని గోదావరి పరివాహక ప్రాంత ఇసుక క్వారీల్లో అక్రమ వసూళ్లు కొనసాగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా బెగులూర్-1 లోడింగ్ పాయింట్ వద్ద క్వారీ యాజమాన్యం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తోందని లారీ యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

2లో

### ఇసుక మాఫియా ఆగడాలు అరికట్టాలి : గోల్కొండ కిరణ్



గోదావరి పరివాహక ప్రాంతంలోని ఇసుక క్వారీల్లో జరుగుతున్న అక్రమ వసూళ్లు, ఇసుక మాఫియా ఆగడాలను వెంటనే అరికట్టాలని మండల బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి గోల్కొండ కిరణ్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిర్ణయించిన రుసుములు చెల్లించిన తర్వాత కూడా లారీ యజమానుల నుంచి అదనపు వసూళ్లు చేయడం దారుణమని ఆయన అన్నారు. బెగులూర్-1 లోడింగ్ పాయింట్ వద్ద లోడింగ్ చార్జీల పేరుతో వేల రూపాయలు వసూలు చేస్తున్నారనే ఆరోపణలపై ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని గోల్కొండ కిరణ్ డిమాండ్ చేశారు.

# బీవీఆర్ఐటీలో ఘనంగా ముగిసిన వామ్స్--2026

- ఐదు రోజుల పాటు సాగిన అంతర్జాతీయ సదస్సు
- పరిశ్రమ--విద్యా భాగస్వామ్యానికి వేదిక
- ప్రముఖ శాస్త్రవేత్తల మేధోమదనం
- వామ్స్ ద్వారా బీవీఆర్ఐటీకి అంతర్జాతీయ గుర్తింపు
- రూ.1 లక్షతో స్పెషల్ రికగ్నిషన్ అవార్డు
- ఇస్రో శాస్త్రవేత్తకు బెస్ట్ పేపర్ అవార్డు
- 60కి పైగా ప్రతిష్ఠాత్మక అవార్డుల ప్రదానం
- ఎలక్ట్రానిక్స్, వైర్లెస్ రంగాలకు గట్టి పునాది
- పరిశోధనలో నూతన ఆవిష్కరణలకు ప్రోత్సాహం
- జాతీయ, అంతర్జాతీయ ప్రతినిధుల విశేష పాల్గొనడం
- విజయవంతమైన నిర్వహణకు నిర్వాహకులకు ప్రశంసలు

7లో

# విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి రెండు ప్రాణాలు బలి

### కారును పక్కకు తీసేందుకు వెళ్లి విద్యుదాఘాతంతో తండ్రీకూతురు మృతి



అల్వాల్, జూన్ 13 : వర్షం బీభత్సానికి చెట్లు కూలడంతో తెగిన విద్యుత్ తీగలు తగిలి తండ్రీ కూతురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయిన విషాద ఘటన అల్వాల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. వెంకటాపురం డివిజన్ టెలికాం కాలనీలో శుక్రవారం అర్ధరాత్రి కురిసిన వర్షానికి కాలనీలో ఓ భారీ చెట్టు కూలిపోయింది. కారు పక్కనే చెట్టు పడటంతో వాహనాన్ని

8లో

# వి.ఎస్. వర్మ జ్ఞాపకార్థం క్షత్రియ క్రీడోత్సవాలు ప్రారంభం

**యువత క్రీడల్లో రాణించి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి కృషి చేయాలి**

**కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**



**కూకట్ పల్లి, జూన్ 13 (క్రైమ్ మిర్రర్) :** కూకట్‌పల్లి నియోజకవర్గంలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించే లక్ష్యంతో క్షత్రియ క్రీడోత్సవం కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డి.వి.ఎస్. వర్మ జ్ఞాపకార్థ వాలీబాల్, టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్‌లు ఘనంగా ప్రారంభమయ్యాయి. కెపిహెచ్‌బి కాలనీలోని అల్లూరి సీతారామరాజు స్పోర్ట్స్ గ్రౌండ్లో జరిగిన ఈ కార్యక్రమానికి కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరై టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ, యువతలో క్రీడా చైతన్యాన్ని పెంపొందించేందుకు క్షత్రియ క్రీడోత్సవం కమిటీ చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని కొనియాడారు. క్రీడలు కేవలం పోటీలకే పరిమితం కాకుండా వ్యక్తిత్వ వికాసం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, జట్టు భావనను పెంపొందించే గొప్ప సాధనమని పేర్కొన్నారు. ప్రస్తుత కాలంలో పిల్లలు, యువత ఎక్కువ సమయం మొబైల్ ఫోన్లు, డిజిటల్ పరికరాలకే పరిమితమవుతున్నారని ఆందోళన వ్యక్తం చేసిన ఎమ్మెల్యే, తల్లిదండ్రులు తమ పిల్లలను చదువుతో పాటు క్రీడల వైపు కూడా ప్రోత్సహించాలని సూచించారు. ప్రతిరోజూ కనీసం ఒక గంట సమయాన్ని పిల్లల అభిరుచికి అనుగుణంగా ఏదైనా క్రీడలో పాల్గొనేలా చూడాలని కోరారు. దీంతో విద్యార్థుల్లో మానసిక ఉల్లాసం పెరగడంతో పాటు శారీరక దృఢత్వం, ఆత్మవిశ్వాసం కూడా మెరుగుపడుతుందని వివరించారు. అంతేకాకుండా వయస్సుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ రోజువారీ జీవితంలో ఏదో ఒక రకమైన వ్యాయామం లేదా క్రీడను అలవాటు చేసుకోవాలని సూచించారు. ఆరోగ్యమే మహాభాగ్యమని, క్రీడలు ఆరోగ్యకరమైన జీవనశైలికి బలమైన పునాది వేస్తాయని అన్నారు. సమాజంలో ఆరోగ్యవంతమైన తరం ఎదగాలంటే క్రీడలకు మరింత ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. టోర్నమెంట్ ప్రారంభానికి ముందు ఎమ్మెల్యే క్రీడాకారులతో కలిసి ముచ్చటించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. పోటీల్లో క్రీడా స్ఫూర్తితో పాల్గొని విజయాలను సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం క్రీడా మైదానంలో ఆటలను ప్రారంభించి పోటీలను అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, శ్యామల రాజు, మైనర్ రాజు, డి.ఎస్. రాజు, భీమరాజు వెంకటేశ్వరరాజు, ఎస్.ఆర్. స్పోర్ట్స్ సభ్యులు, క్షత్రియ యువజన సమాఖ్య ప్రతినిధులు, క్రీడాకారులు, యువత, స్థానిక ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. క్రీడల ద్వారా యువతను ఆరోగ్యవంతమైన, క్రమశిక్షణ గల పౌరులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్‌లు కూకట్‌పల్లి ప్రాంతంలో క్రీడా వాతావరణాన్ని మరింత బలోపేతం చేస్తాయని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.



# సామాజిక భాగస్వామ్యంతో కూకట్‌పల్లి జోన్‌లో పలు గార్బేజ్ వల్నరబుల్ పాయింట్ల నిర్మూలన

**కూకట్ పల్లి డీసీ ఆంజనేయులు**

**కూకట్ పల్లి, జూన్ 13 (క్రైమ్ మిర్రర్) :** సైబరాబాద్ 99 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా కూకట్‌పల్లి జోన్ పరిధిలో గుర్తించిన పలు గార్బేజ్ వల్నరబుల్ పాయింట్లు ప్రజల భాగస్వామ్యం, సమన్వయం, పారిశుద్ధ్య సిబ్బంది కృషితో విజయవంతంగా నిర్మూలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజల సహకారంతో పాటు పారిశుద్ధ్య సిబ్బంది, రామ్‌కీ సంస్థ సిబ్బంది చురుకుగా పాల్గొని పలు గార్బేజ్ వల్నరబుల్ పాయింట్లను లక్ష్యంగా తీసుకొని శుభ్రపరిచారు. అనంతరం ఆ ప్రదేశాలను పూలతో, రంగవల్లులతో అలంకరించి పరిశుభ్రమైన వాతావరణాన్ని సృష్టించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు గార్బేజ్ వల్నరబుల్ పాయింట్ల నిర్మూలనపై హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఈ ప్రాంతాల్లో చెత్త వేయకుండా పరిశుభ్రతను కాపాడేందుకు తమ వంతు బాధ్యతగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కూకట్ పల్లి డీసీ ఆంజనేయులు మాట్లాడుతూ పరిశుభ్రమైన పరిసరాల కోసం పౌరుల భాగస్వామ్యం అత్యంత కీలకమని పేర్కొన్నారు. రోడ్లపై చెత్త వేయకుండా, పారిశుద్ధ్య సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని సూచించారు. సమాజం, పారిశుద్ధ్య సిబ్బంది, స్థానిక సంస్థల సమిష్టి కృషితో పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన నగర నిర్మాణం సాధ్యమవుతుందని అధికారులు తెలిపారు.

# మోదీ నాయకత్వంలో సుశక్త భారత నిర్మాణం

**12 ఏళ్ల పాలనలో అభివృద్ధి, సుపరిపాలనకు కొత్త దిశ**

**భారతీయ జనతా పార్టీ మేడ్చల్ అర్బన్ జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి కిషోర్ కుమార్ పోలాకి**

**కూకట్ పల్లి, జూన్ 13 (క్రైమ్ మిర్రర్) :** ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో గత 12 సంవత్సరాలుగా భారతదేశం అభివృద్ధి, సుపరిపాలన, సంస్కరణల దిశగా వేగంగా ముందుకు సాగుతోందని భారతీయ జనతా పార్టీ మేడ్చల్ అర్బన్ జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి కిషోర్ కుమార్ పోలాకి పేర్కొన్నారు. శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, “సేవ, సుపరిపాలన, సంక్షేమం సంస్కరణలు” అనే లక్ష్యాలతో కేంద్ర ప్రభుత్వం దేశంలోని ప్రతి వర్గం ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తోందన్నారు. “సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్, సబ్‌కా ప్రయత్న్” అనే నినాదాన్ని ఆచరణలో చూపిస్తూ మోదీ ప్రభుత్వం పేదలు, రైతులు, మహిళలు, యువత, వెనుకబడిన వర్గాల సంక్షేమం కోసం అనేక ప్రజాహిత పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. గత 12 ఏళ్లలో దేశంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఆర్థిక పురోగతి, జాతీయ భద్రత రంగాల్లో విశేషమైన మార్పులు చోటుచేసుకున్నాయని ఆయన అన్నారు. రహదారులు, రైల్వేలు, విమానాశ్రయాలు, డిజిటల్ సేవల విస్తరణతో దేశం అభివృద్ధి పథంలో మరింత వేగంగా ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. అంతర్జాతీయ స్థాయిలో భారతదేశ ప్రతిష్ఠను మరింత పెంచడంలో ప్రధాని మోదీ కీలక పాత్ర పోషించారని కిషోర్ కుమార్ పోలాకి తెలిపారు. ప్రపంచ దేశాలతో సత్సంబంధాలను బలోపేతం చేస్తూ, భారతదేశాన్ని ప్రపంచ వేదికపై శక్తివంతమైన దేశంగా నిలబెట్టారని అన్నారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారత్ నాలుగో అతిపెద్ద ఆర్థిక శక్తిగా ఎదగడం మోదీ ప్రభుత్వ దూరదృష్టి, సమర్థవంతమైన పాలనకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. డిజిటల్ ఇండియా, యూపీఐ, స్టార్టప్ ఇండియా వంటి కార్యక్రమాలు ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచాయని అన్నారు. అలాగే, భారతదేశ చరిత్రలో అత్యధిక కాలం ఎన్నికైన ప్రధానమంత్రిగా పనిచేసిన జవహర్లల్ నెహ్రూ పదవీకాల రికార్డును అధిగమించి, అత్యధిక కాలం సేవలందించిన బీజేపీ ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ కొత్త చరిత్ర సృష్టించారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీకి అభినందనలు తెలియజేస్తూ, దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో కూడా అభివృద్ధి, సంక్షేమం, జాతీయ గౌరవాన్ని మరింత పెంపొందించే దిశగా కేంద్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.



# లోడింగ్ పాయింటా... కలెక్షన్ పాయింటా?

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం నిర్ణయించిన అన్ని రుసుములు చెల్లించి డీడీలు పొందినప్పటికీ, బెగులూర్-1 లోడింగ్ పాయింట్ వద్ద లారీల నుంచి అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నారని లారీ యజమానులు ఆరోపిస్తున్నారు. ప్రతి లారీకి లోడింగ్ చార్జీల పేరుతో రూ.2 వేల నుంచి రూ.3 వేల వరకు అక్రమంగా వసూలు చేస్తున్నట్లు సమాచారం. దీంతో ఒక్కో ట్రిప్‌పై అదనపు ఆర్థిక భారం పడుతోందని బాధితులు చెబుతున్నారు.

**అధికారుల పర్యవేక్షణ కరువు..**

నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ క్వారీ యాజమాన్యం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తోందని, అదనపు చెల్లింపులు చేయకపోతే లోడింగ్‌లో జాప్యం చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇసుక క్వారీల్లో జరుగుతున్న అక్రమాలపై సంబంధిత శాఖల అధికారులు తగిన పర్యవేక్షణ చేపట్టడం లేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. దీంతో అక్రమ వసూళ్లు నిరాటంకంగా కొనసాగుతున్నాయని లారీ యజమాను అంటున్నారు. గత వారం లారీ యజమానులు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అక్రమ వసూళ్లపై వెంటనే విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.



## మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని కలిసిన నాయకులు

**కృతజ్ఞతలు తెలిపిన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బోయ దేవేందర్, మున్సిపల్ అధ్యక్షుడు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి**

**చౌటుప్పల్, జూన్ 13, క్రైమ్ మిర్రర్ :** మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్యతో కలిసి చౌటుప్పల్ మండల కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎన్నికైన బోయ దేవేందర్, చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎన్నికైన కాసర్ల శ్రీనివాస్ రెడ్డిలు హైదరాబాదులోని నివాసంలో శనివారం కలిశారు. ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి పుష్పగుచ్చాలు అందజేశారు. ఈ సందర్భంగా బోయ దేవేందర్, కాసర్ల శ్రీనివాస్ రెడ్డిలు మాట్లాడుతూ... తమకు అవకాశం కల్పించిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి కంకణ బద్ధులమై పనిచేస్తామన్నారు. పార్టీ అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తామన్నారు.

## ఆత్మకూరు(ఎం)మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం

**జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశానుసారం అవగాహన**



**ఆత్మకూరు(ఎం),జూన్13/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం శనివారం రోజున మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశానుసారం బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గంగాపురం మల్లేష్ మాట్లాడుతూ బడి ఈడు పిల్లలు అంటే 14 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల పిల్లలు ఎలాంటి పనులు చేయకూడదనీ,అలా వారు పనిచేసినట్లైన బాలకార్మిక నిరోధక చట్టం కిందికి వస్తుందనీ అన్నారు.ఇంటి దుకాణంలో మెకానిక్ షెడ్ లో లేదా వ్యవసాయ పనులను చేయించినట్లయితే చట్టరీత్యా నేరం అన్నారు. పారా లీగల్ వాలంటరీ కానుగంటి శ్రీశైలం మాట్లాడుతూ న్యాయం దృష్టిలో అందరూ సమానులే న్యాయానికి గొప్ప బీద అన్నా తేడా లేదు అందరికీ సమాన అవకాశాలు కల్పిస్తుంది.కోర్టులందు పెండింగ్లో ఉన్న కేసుల్లో ఇరుపక్షాలు తమ కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం మమత ఆశా కార్యకర్తలు భాగ్యమ్మ, రజిత, పద్మ, షాహిని, అనూష,తదితరులు పాల్గొన్నారు.

# ఉప సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షునిగా బొమ్మకంటి కిషోర్ కుమార్

**చౌటుప్పల్, జూన్ 13,, క్రైమ్ మిర్రర్ :** యాదాద్రి భువనగిరి జిల్లా,ఉప సర్పంచ్ల ఫోరం చౌటుప్పల్ మండల అధ్యక్షునిగా బొమ్మకంటి కిషోర్ కుమార్‌ను శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నిక ఉప సర్పంచ్ల ఫోరం జిల్లా అధ్యక్షులు సుర్కంటి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో కొయ్యలగూడెం గ్రామంలోని రెక్కల సత్తిరెడ్డి గార్డెన్లో ఏర్పాటుచేసిన సమావేశంలో నిర్వహించబడింది. గౌరవ అధ్యక్షులుగా మీసాల నరసింహ, ఉపాధ్యక్షులుగా జెల్ల పవన్ కుమార్, బాతరాజు ధనుంజయ్, పల్చం జయమ్మ, ప్రధాన కార్యదర్శిగా బోయ సదానందం, కార్యదర్శిగా శ్యామల చిరంజీవి, కార్యనిర్వహణ అధ్యక్షులుగా కందగట్ల సురేందర్ రెడ్డి, సహాయ కార్యదర్శులుగా నిమ్మల సత్యనారాయణ, ముద్దం రమేష్ యాదవ్, కోశాధికారిగా వలం దాసు మహేష్ గౌడ్, గౌరవ సలహాదారులుగా పిన్నింటి శ్రీనివాసరెడ్డి, ఉప్పునూతల నరసింహ, సుర్కంటి ప్రభాకర్ రెడ్డి, ఫకీరు శ్రీనివాస్ రెడ్డి, కమిటీ సభ్యులుగా బోయిని లింగస్వామి యాదవ్, గడ్డం సత్తయ్య, పెరుమాండ్ల లింగస్వామి, బక్కన్న గారి శ్రవణ్ కుమార్, సామిడి శ్రీనివాస్ రెడ్డి, సుర్కంటి అనుపు రెడ్డి,డి రాజు, కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా పలువురు ఉప సర్పంచులు మాట్లాడుతూ..గ్రామాభివృద్ధి, స్థానిక సమస్యల



పరిష్కారం, ఉప సర్పంచుల హక్కుల పరిరక్షణ కోసం బొమ్మకంటి కిషోర్ కుమార్ సమర్థవంతంగా పనిచేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఏకగ్రీవంగా తనను మండల అధ్యక్షునిగా ఎన్నుకోవడం పట్ల బొమ్మకంటి కిషోర్ కుమార్ కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఉప సర్పంచులందరినీ కలుపుకొని మండలంలోని గ్రామాల అభివృద్ధి, ఉప సర్పంచుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమానికి మండలంలోని పలువురు ఉప సర్పంచులు, ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరై నూతన అధ్యక్షుడు బొమ్మకంటి కిషోర్ కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# తెలంగాణ రాష్ట్ర యువజన సమ్మేళనాన్ని జయప్రదం చేయండి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** సిపిఎం రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 16,17 తేదీలలో తెలంగాణ రాష్ట్ర యువజన సమ్మేళనం నిర్వహిస్తున్న సందర్భంగా శనివారం బడంగ్పేట్ లోని తహసీల్దార్ కార్యాలయ సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద పార్టీ కార్యకర్తలు, పార్టీ మండల కమిటీ సభ్యులు దాసరి బాబు, శేఖర్ యాదవ్, సీనియర్ నాయకులు యువకులతో కలిసి పార్టీ జిల్లా నాయకులు బాలాపూర్ మండల ఇంచార్జి గోరెంకల నర్సింహా పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం సిపిఎం జిల్లా నాయకులు బాలపూర్ మండల ఇంచార్జి గోరెంకల నర్సింహా మాట్లాడతు దేశంలోని యువత నిరుద్యోగంతో చాలా ఇబ్బందులు పడుతున్నారని, మోడీ సర్కర్ సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగలు ఇస్తామని చెప్పి12 సంవత్సరాలు అవుతున్న దాని ఊసే లేదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా యువత పైన సరైన ద్రుష్టి పెట్టలేని కారణంగా యువతి యువకులు డ్రగ్స్, గంజాయి కి అలవాటు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యల పరిష్కారం కోసం జూన్ 16 తేదీన ఎల్బీనగర్ కొత్తపేటలో జరిగే యువ సమ్మేళణనికి ముఖ్య అతిధులుగా సిపిఎం పార్టీ పొలిట్




బ్యూరో సభ్యులు బి వి రాఘవులు, కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శి జాన్ వేస్లీ,రాజ్యసభ సభ్యులు రహీమ్ హాజరు కానున్న ఈ కార్యక్రమానికి యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు దాసరి బాబు సీనియర్ నాయకులు సుంకోజు యాదగిరి చారి, నీలం వెంకయ్య, యువకులు వి నర్సింహా, సాయి కిరణ్, ఆదమ్ రమేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నేలకొండపల్లిలో బీజేపీ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్

**పరిసరాల పరిశుభ్రతతోనే సీజనల్ వ్యాధులకు చెక్: మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్**

**క్రైమ్ మిర్రర్ పాలేరు :** నేలకొండపల్లి, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా నేలకొండపల్లి మండల బీజేపీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించారు. మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్ నేతృత్వంలో భక్త రామదాసు మందిరం బజారులో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్త చెదారం తొలగించి రోడ్లను శుభ్రం చేశారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్ మాటా ్లడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా పల్లెలు, గ్రామీణ ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచేందుకు స్వచ్ఛభారత్ కార్యక్రమం ఉద్యమంలా సాగుతోం దన్నారు. గ్రామాలు శుభ్రంగా ఉంటేనే అంటువ్యాధులు, సీజనల్ వ్యాధులు దరిచేరవని, ప్రజలంతా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రధాని కోరుతున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని, చెత్తను రోడ్లపై వేయకుండా డస్ట్‌బిన్‌లలోనే వేయాలని సూచించారు.ఈ



కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు నున్నా రవికుమార్, మండల ప్రధాన కార్యదర్శి మల్లెబోయిన గోవిందరావు, మండల అధికార ప్రతినిధి సూరేపల్లి జ్ఞానరత్నం, మహిళా మోర్చా అధ్యక్షురాలు కందరబోయిన వెంకటరమణ, నాయకులు పుట్టా సత్యనారాయణ, ఎలిగేటి గిరి, పిట్టల సూరిబాబు, కందరబోయిన గోపి, దేశబోయిన వేణుబాబు, ఎలిగేటి వెంకటేష్, అల్లు కృష్ణరావు, పోతనబోయిన శేషగిరి తదితరులు పాల్గొన్నారు

# వీవర్స్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో ఫ్రీ క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్

**హైదరాబాద్ క్రైమ్ మిర్రర్ ప్రతినిధి :** పద్మశాలి సంఘం నారాయణగూడ వీవర్స్ వెల్ఫేర్ ట్రస్ట్ ఎం ఎన్ జె క్యాన్సర్ హాస్పిటల్ తెలంగాణ గవర్నమెంట్ సంయుక్తంగా చేపట్టిన క్యాన్సర్ స్క్రీనింగ్ హెల్త్ క్యాంపు నారాయణగూడలోని పద్మశాలి భవన్ లో శనివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు నిర్విరామంగా కొనసాగింది. అసోసియేషన్ చైర్మన్ బర్రెంకల మధుసూదన్ మాట్లాడుతూ 30 సంవత్సరాలు నిండిన మహిళలు గర్భాశయ క్యాన్సర్, ప్యాప్ - స్మియర్ ద్వారా గర్భాశయ క్యాన్సర్, 35 సంవత్సరాల వయసు కంటే ఎక్కువ గల మహిళలకు బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్, మోమోగ్రఫి ద్వారా క్యాంపు లోనే నిర్వహిస్తున్నామని, మగవారికి ఆల్కహాల్ తంబాకు నోటి క్యాన్సర్ స్క్రీనింగ్ కూడా నిర్వహిస్తున్నామని అన్నారు. ముందుగానే గుర్తించడం నివారణ ఆరోగ్య సంరక్షణ ఆరోగ్య అవగాహనను ప్రోత్సహించడానికి ఉచితంగా క్యాంప్ లు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇవేకాక జనరల్ చెకప్, ఐ చెక్ అప్, షుగర్, బీపీ చెక్ అప్, ఫ్రీగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారని తెలిపారు. ఈ



కార్యక్రమంలో పవిత్రవాణి ట్రస్టీ, సామాజిక శాఖ గుంటక రూప, డాక్టర్ ఆశిత్ ట్రస్ట్, ట్రస్ట్ ట్రెజరర్ కందగట్ల స్వామి, డాక్టర్ వాణి పటాలే తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారని పేర్కొన్నారు.

## శంకర్ మరణం పార్టీకి తీరని లోటు

**క్రైమ్ మిర్రర్,మంగపేట:** మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు మండల సీనియర్ నాయకులు మాలికంటి శంకర్ అకాల మరణం బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటు అని మాజీ జడ్పీ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతిజగదీష్ అన్నారు. శనివారం మండలంలోని రాజుపేట గ్రామంలో శంకర్ నివాసానికి బడే నాగజ్యోతి జగదీష్ చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బడే నాగజ్యోతి జగదీష్ మాట్లాడుతూ శంకర్ అకాల మరణం పార్టీకి,ఉద్యమ శక్తులకు తీరని లోటని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మంగపేట మాజీ మండల పార్టీ అధ్యక్షుడు కుడుముల లక్ష్మి నారాయణ, మండల మాజీ ప్రధాన కార్యదర్శి రాజుయాదవ్,మల్లూర్ దేవస్థాన మాజీ చైర్మన్ నూతిలకంటి ముకుందం, పార్టీ సీనియర్ నాయకులు,కర్రీ శ్యాంబాబు, చల్లగురుగుల తిరుపతి, పార్టీ నాయకులు, హుసేన్, పంజాల సత్యం,మాజీ గ్రామ కమిటీ అధ్యక్షులు రావుల రమణ, చదలవాడ సాంబశివ రావు, రొడ్డ సుదర్శన్, సాంబులు, యూత్ నాయకులు, గుండారాపు రమేష్, పిల్లలమర్రి వేణు, గౌని రమేష్ గౌడ్,మంచాల నాగేందర్,సుధీర్,నాగ,సోషల్ మీడియా వారియర్స్ బీసా సాంబయ్య, గుడివాడ శ్రీహరి పాల్గొన్నారు.





## లక్డారం దళిత రైతులకు న్యాయం చేయాలి: మెట్టు శ్రీధర్

**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూన్ 13:** లక్డారం గ్రామ పరిధిలోని సర్వే నెం. 498లో ఉన్న 21 ఎకరాల 31 గుంటల అసైన్డ్ భూమిని సాగు చేస్తున్న దళిత రైతులకు ప్రభుత్వం న్యాయం చేయాలని నవభారత్ నిర్మాణ్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు, తెలంగాణ యువజన సంఘాల సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెట్టు శ్రీధర్ డిమాండ్ చేశారు. శనివారం బాధిత రైతులతో కలిసి భూములను సందర్శించిన ఆయన మాట్లాడుతూ.. గత నాలుగు దశాబ్దాలుగా దళిత రైతులు ఈ భూములను సాగు చేస్తూ జీవనోపాధి పొందుతున్నారని తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాలు అవసరమే అయినప్పటికీ, వాటి అమలుతో పేద రైతుల జీవనాధారం దెబ్బతినకుండా ప్రభుత్వం మానవతా దృక్పథంతో వ్యవహరించాలని కోరారు. సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ వంటి ప్రజాప్రయోజన ప్రాజెక్టులను తాము వ్యతిరేకించడం లేదని, అయితే భూములు కోల్పోతున్న రైతులకు చట్టబద్ధమైన న్యాయం, తగిన పరిహారం లేదా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. సంబంధిత అధికారులు రైతుల సమస్యలను పునఃసమీక్షించి, వారితో చర్చించి న్యాయబద్ధమైన పరిష్కారం చూపాలని ఆయన విజ్ఞప్తి చేశారు.





## మృతురాలు సిక్కుల యశోదమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్

**ఆత్మకూరు(ఎం),జూన్13/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం పల్లెపహాడ్ గ్రామ మాజీ సర్పంచ్ సొక్కుల మోహన్ రెడ్డి మాతృమూర్తి సొక్కుల యశోదమ్మ మరణించడంతో వారి కుటుంబాన్ని శనివారం రోజు పరామర్శించిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి,మాజీ ఎంపీపీ బబ్బూరి రవీందర్ గౌడ్,సర్పంచ్ బద్దు నాయక్,చిన్న నరసింహారెడ్డి,పల్లెపాడు ఉప సర్పంచ్ రాగుల లత మహేష్, గుంటి శ్రీశైలం,తుపాకి బాలరాజు, గురు బాలరాజు,భాస్కర్ నాయక్,రామోజీ నాయక్, రాజేష్ నాయక్,కనకయ్య, శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## తాగునీరు అందించండి నీళ్లు లేక బిక్కుబిక్కుమంటున్న సుద్దాల కాలనీ వాసులు:అంగడి కృష్ణ



**ఆత్మకూరు(ఎం),జూన్13/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం సుద్దాల గ్రామంలో తాగునీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న తమ కాలనీకి వెంటనే నీటిని సరఫరా చేయాలని కాలనీ వాసులు ప్రభుత్వ అధికారులను కోరుతున్నారు. ఈ సందర్భంగా కాలనీ వాసుల తరఫున అంగడి కృష్ణ మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా తాగునీటి కొరత తీవ్రంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీలో నివసిస్తున్న ప్రజలు రోజువారీ అవసరాలకు కూడా నీరు దొరకక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. చిన్నపిల్లలు,వృద్ధులు,మహిళలు నీటి కోసం పడుతున్న కష్టాలు వర్ణనాతీతమని అన్నారు. తాగునీటి కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి తాగునీటిని కాలనీకి సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని అంగడి కృష్ణ డిమాండ్ చేశారు. ప్రజల ప్రాథమిక అవసరమైన తాగునీటిని అందించడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. కాలనీ ప్రజల ఇబ్బందులను గుర్తించి తక్షణమే సమస్యను పరిష్కరించాలని,లేకపోతే ప్రజలతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించి కాలనీ వాసులకు ఉపశమనం కల్పించాలని కాలనీ ప్రజలు విజ్ఞప్తి చేశారు.



## కళానిలయం సంస్థ నుండి స్వర్ణ నంది, అబ్దుల్ కలాం గ్లోబల్ ఐకాన్ అవార్డులు రావడం చాలా సంతోషం

**కృష్ణ గోపాల్ సేవా సమితి అధ్యక్షులు కపిల్ కుమార్ అగర్వాల్**

**ఎల్బీనగర్ జూన్ 13 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** 12 సంవత్సరాల నిరంతర సేవకు నాకు లభించిన ఈ గౌరవం నాకు ఎంతో ఆనందాన్ని కలిగించింది అని కృష్ణ గోపాల్ సేవా సమితి అధ్యక్షులు కపిల్ కుమార్ అగర్వాల్ అన్నారు. కళానిలయం సంస్థ నుండి ప్రతిష్ఠాత్మకమైన స్వర్ణ నంది పురస్కారం మరియు డా. ఏ.పి.జె. అబ్దుల్ కలాం గ్లోబల్ ఐకాన్ అవార్డు అందుకోవడం నా జీవితంలో ఒక ప్రత్యేకమైన ఘట్టం అని ,ఈ గుర్తింపు మరింత సేవ చేయడానికి నాకు స్ఫూర్తినిస్తుంది అని అన్నారు. నాకు లభించిన ఈ గౌరవాన్ని కృష్ణ గోపాల్ సేవా సమితి యొక్క అన్ని రకాల అధికారులకు మరియు సభ్యులకు అంకితం చేస్తున్నాను అని కపిల్ కుమార్ అగర్వాల్ అన్నారు. వారి సహకారం, ప్రేమ, ఆశీర్వాదాలు లేకుండా ఇది సాధ్యమయ్యేది కాదు అని కృష్ణ గోపాల్ సేవా సమితి యొక్క అధికారులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. “మానవ సేవే మాధవ సేవ” అనే లక్ష్యంతో మరిన్నీ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తాము అని ఆయన అన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుని ఘనంగా సన్మానించిన ఉద్యమకారుల పోరం నాయకులు

**వలిగొండ జూన్ 13 (క్రైమ్ మిర్రర్ )** వలిగొండ మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షునిగా ఇటీవల నియమితులైన బత్తిని సహదేవ్ గౌడ్ ను ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. సన్మాన కార్యక్రమానికి ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు కమిటీని వేయడం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ఉద్యమకారుల ఫోరం నాయకుడు బత్తిని సహదేవ గౌడ్ ను అధ్యక్షునిగా నియమించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. అనంతరం నూతన అధ్యక్షుడు సహదేవ్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీని మాట తప్పకుండా నెరవేరుస్తుందని, తనను సన్మానించిన ఉద్యమకారుల ఫోరం నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజే స్తున్నాని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజయ్య, ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు శీలం స్వామి, ఫోరం గౌరవ అధ్యక్షుడు కల్లెం లక్ష్మారెడ్డి, జిల్లా అధ్యక్షుడు గంధ మల్ల బాలయ్య, ఉమ్మడి జిల్లా మహిళా అధ్యక్షురాలు గంధ మల్ల మల్లమ్మ, సత్తిరెడ్డి, బత్తిని రవీందర్, మల్లం వెంకటేశం, సుదర్శన్, కదిరేని స్వామి,కొండూరు సత్తయ్య,దండ మల్లికార్జున్, సుంకి వెంకటేశం పాల్గొన్నారు.



# కృష్ణ గోపాల్ సేవాసమితి ఆధ్వర్యంలో చిన్నారి నేహాన్ జన్మదిన వేడుక



**ఎల్బీనగర్ జూన్ 13 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** చిన్నారి నేహాన్ జన్మదిన వేడుకలు అనాథాశ్రమంలో కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. “మానవ సేవే మాధవ సేవ” అనే భావంతో కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం రోజు మూడు చోట్ల సేవా కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించారు. చిన్నారి నేహాన్ జన్మదినం సందర్భంగా అనాథాశ్రమంలోని పేద పిల్లలకు ఉదయం అల్పాహారం ఏర్పాటు చేసారు, అలాగే ప్రసిద్ధ కర్మన్‌ఘాట్ హనుమాన్ ఆలయంలో వేలాది మంది భక్తుల మధ్య “జై శ్రీరామ్” అనే నినాదాలతో ప్రసాదం పంపిణీ చేసారు. అనంతరం వృద్ధాశ్రమంలో 30 నుండి 40 మంది వృద్ధులకు మధ్యాహ్న భోజనాన్ని ప్రేమతో అందించి వారి సేవను చాటుకున్నారు. ఈ సేవా కార్యక్రమాలలో కృష్ణ గోపాల్ సేవ సమితి యొక్క అన్ని రకాల పదాధికారులు మరియు సభ్యులు ఉత్సాహంగా పాల్గొని, ఆనందంతో మూడు కార్యక్రమాలలో అధ్యక్షులు డాక్టర్ కపిల్ కుమార్ అగర్వాల్ కు సహకరిస్తూ తమ సేవా భావాన్ని చాటిచెప్పారు.



## తాటి చెట్టు కూలి మహిళా మృతి



**బాలాపూర్(క్రైమ్ మిర్రర్):** మీర్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈదురు గాలులకు తాడిచెట్టు ఇంటిపై కూలడంతో 75 సంవత్సరాల మహిళ మృతి చెందింది. మీర్పేట్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ తెలిపిన వివరాల ప్రకారం రాఘవేంద్ర కాలనీలో సభావత్ రమేష్ కుటుంబ సభ్యులతో నివసిస్తున్నాడని, శుక్రవారం రాత్రి 10 గంటల సమయంలో బలమైన ఈదురు గాలులకు ఇంటి వెనకవైపు ఉన్న తాడిచెట్టు కూలి ఇంటి పై కప్పు పై పడటంతో ఇంటి రేకులు ఫిర్యాదుదారుడి తల్లి సభావత్ లక్ష్మి పై పడి గాయపడడం జరిగిందని, వెంటనే స్థానికుల సాయంతో ఉస్మానియా ఆసుపత్రికి తరలించడం జరగగా చికిత్స పొందుతూ మహిళ మృతి చెందడంతో ఫిర్యాదు దారుడు ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు.

## సమస్యల పరిష్కారంలో చొరవ చూపిన పవన్ కుమార్‌కు ధన్యవాదములు



**ఎల్బీనగర్ జూన్ 13 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** కొత్తపేట డివిజన్ పరిధిలోని భరత్ నగర్ ఫేజ్-2లో రూ.35 లక్షల వ్యయంతో చేపడుతున్న నూతన పునర్నిర్మాణ పనులను, కాలనీ వాసుల ఆహ్వానం మేరకు, కొత్తపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ, ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న అభివృద్ధి పనులు ప్రారంభం కావడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, ఈ పనుల సాధనలో కృషి చేసిన పవన్ కుమార్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మాజీ కార్పొరేటర్ పవన్ కుమార్ మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించాలనే లక్ష్యంతో, ఎల్లప్పుడూ తన సహకారం కొనసాగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భరత్ నగర్ ఫేస్ 2 అధ్యక్షులు కొర్లపల్లి స్వామి, సెక్రటరీ జంగయ్య, చెన్నయ్య, ఇంద్రయ్య, కాలనీ సభ్యులు మరియు బిజెపి నాయకులు కొత్త తిరుమల, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చింతలకుంట అండర్‌పాస్ రోడ్డు మరమ్మత్తు పనులు త్వరగా పూర్తి చేయాలి

**ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి**

**ఎల్బీనగర్ జూన్ 13 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** చింతలకుంట అండర్‌పాస్ వద్ద జరుగుతున్న రోడ్డు మరమ్మత్తు పనులు నత్తనడకన సాగుతుండటంపై ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. చింతలకుంట అండర్‌పాస్ వద్ద జరుగుతున్న పనులను ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, ఎల్.బి.నగర్ ట్రాఫిక్ ఏసీపీ నవీన్ రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎం.ఏ.సి.ప్రాజెక్ట్ ఈ.ఈ. రోహిణితో ఫోన్‌లో మాట్లాడిన ఎమ్మెల్యే, దాదాపు రెండున్నర నెలల క్రితం ప్రారంభమైన రోడ్డు మరమ్మత్తు పనులు ఇప్పటికీ పూర్తికాకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్డు పనులు ఆలస్యం కావడం వల్ల హయత్‌నగర్, విజయవాడ వైపు వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. యూ-టర్న్ కోసం ఎల్.బి.నగర్ రింగ్ రోడ్డు వరకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడటంతో ప్రయాణ సమయం పెరగడమే కాకుండా ట్రాఫిక్ సమస్యలు కూడా అధికమవుతున్నాయని పేర్కొన్నారు. ప్రతిరోజూ వేలాది మంది ప్రజలు, ఉద్యోగులు, విద్యార్థులు ఈ మార్గంలో ప్రయాణిస్తూ ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్న ఎమ్మెల్యే, ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు రేయింబవళ్ళు పనిచేసి చింతలకుంట అండర్‌పాస్ రోడ్డు మరమ్మత్తు పనులను త్వరితగతిన పూర్తి చేసి వచ్చే పది రోజుల్లో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ప్రాజెక్ట్ వర్క్ అధికారులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రైవేటు స్కూళ్లకు ధీటుగా చదువు



**సంస్థాన్ నారాయణపురం,జూన్ 13(క్రైమ్ మిర్రర్ ):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం అల్లందేవిచెరువు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కనకసేన ఆధ్వర్యంలో పేరెంట్స్,టీచర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బీజేపీ మండల శాఖ అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజు గౌడ్ మాట్లాడుతూ... గతంలో గ్రామ పాఠశాలలో ఒకే గది,ఒకే ఉపాధ్యాయుడు మాత్రమే ఉండటంతో చాలామంది తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపడానికి ఆసక్తి చూపేవారు కాదని గుర్తు చేశారు. అయితే గ్రామ సర్పంచ్ సుర్వి సౌజన్య రాజు గౌడ్ విజ్ఞప్తి మేరకు ఈఎల్వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ ఈఎల్వి భాస్కర్ సహకారంతో నేడు గ్రామంలో ఆధునిక వసతులతో కూడిన నూతన పాఠశాల భవనం నిర్మాణం జరుగుతుండటం గ్రామ ప్రజల అదృష్టమని పేర్కొన్నారు. ఈఎల్వి భాస్కర్ కి గ్రామ ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పలు హామీలు ఇస్తూ జిల్లా కలెక్టర్ సహకారంతో ఉత్తమ ఉపాధ్యాయులను అందించేలా కృషి చేస్తామని తెలిపారు. అదేవిధంగా విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంచేందుకు విద్యా వాలంటీర్లను నియమిస్తామని,పాఠశాల సమయం అనంతరం ప్రతిరోజూ సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు ఉచిత ట్యూషన్ సౌకర్యం కల్పిస్తామని ప్రకటించారు. ప్రైవేట్ పాఠశాలల్లో అమలు చేస్తున్న ఉత్తమ బోధనా విధానాలను ప్రభుత్వ పాఠశాలలో కూడా అమలు చేసి,విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. తల్లిదండ్రులు స్పందిస్తూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి, పాఠశాల అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ సుర్వి అలివేలు, ఉప సర్పంచ్ ముక్కెర్ల కవిత స్వామి యాదవ్, వార్డు సభ్యులు వంటల సువర్ణ గణేష్ యాదవ్,అంతటి సురేష్ గౌడ్, సుర్వి సురేష్ గౌడ్, విద్యార్థుల తల్లిదండ్రులు గుండు లింగస్వామి గౌడ్,సుర్వి శివశంకర్ గౌడ్,సుర్వి చిన్న గౌడ్,గుండు రాజు గౌడ్,సుర్వి అశోక్ గౌడ్,వంటల లింగస్వామి యాదవ్,గుండు సుధాకర్ గౌడ్,ఏర్పుల యాదయ్య,ఎలిమినేటి శ్రీనివాస్ రెడ్డి,ఏర్పుల పరమేష్ జెనిగల రాజు యాదవ్, గ్రామ పెద్దలు సుర్వి పరమేష్ గౌడ్, సుర్వి యాదయ్య గౌడ్,సుర్వి వెంకటేష్ గౌడ్,ఏర్పుల రాములు,ప్రజాప్రతినిధులు గ్రామస్థులు పాల్గొన్నారు.

# బీవీఆర్ఐటీలో ఘనంగా ముగిసిన వామ్స్-2026





**నర్సాపూర్, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి :** జూన్ 13: బి.వి. రాజు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో నిర్వహించిన 5వ ఐఈఈఈ వైర్లెస్, యాంటెన్నా అండ్ మైక్రోవేవ్ సింపోజియం, వామ్స్--2026 ఐదు రోజుల పాటు విజయవంతంగా కొనసాగి శనివారం ముగిసింది. అంతర్జాతీయ స్థాయి శాస్త్రీయ పరిశోధనలు, పరిశ్రమ--విద్యా సంస్థల భాగస్వామ్యం, వృత్తిపరమైన అభివృద్ధి, అంతర్జాతీయ సహకారానికి ఈ సదస్సు వేదికగా నిలిచింది. ముగింపు కార్యక్రమానికి వామ్స్ సలహాదారు డా. సుధాకర్ కె. రావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పచ్చని వాతావరణంలో అత్యుత్తమ సదుపాయాలతో సదస్సు నిర్వహణకు సహకరించిన శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ కె.వి. విష్ణురాజుకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వామ్స్ జనరల్ చైర్, బీవీఆర్ఐటీ ఈసీఈ విభాగాధిపతి డా. బి.ఆర్. సంజీవరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డా. పి. సతీష్ రామచౌదరి, డా. వి. సమీర్ చక్రవర్తి, బీవీఆర్ఐటీ డైరెక్టర్ డా. కె. లక్ష్మీ ప్రసాద్ పాల్గొన్నారు. సదస్సులో ప్రతిష్ఠాత్మకమైన "డా. సుధాకర్ రావు స్పెషల్ రికగ్నిషన్ అవార్డు"ను రూ.1 లక్ష నగదు బహుమతితో ప్రొఫెసర్ సమీర్ చక్రవర్తి వేదుల, ప్రొఫెసర్ పి. సతీష్ రామచౌదరిలకు సంయుక్తంగా అందజేశారు. అలాగే రూ.50 వేల నగదు బహుమతితో కూడిన "డా. సుధాకర్ రావు బెస్ట్ పేపర్ అవార్డు"ను ఇస్రో--స్పేస్ అప్లికేషన్స్ సెంటర్, అహ్మదాబాద్‌కు చెందిన శాస్త్రవేత్త రోహిత్ నంద్వానీ అందుకున్నారు. యాంటెన్నా రూపకల్పన, వైర్లెస్ కమ్యూనికేషన్ రంగాల్లో విశేష కృషి చేసిన అంతర్జాతీయ శాస్త్రవేత్తలు డా. సి.జె. రెడ్డి, డా. నాసర్ చాహట్, డా. జోనాథన్ సాడర్, ప్రొఫెసర్ లాట్ షఫాయ్, డా. డెస్మండ్ సిమ్, డా. జయశ్రీ కులకర్ణి, డా. జుబైర్ అక్తర్‌లకు నగదు పురస్కారాలు ప్రదానం చేశారు. సాంకేతిక ఆవిష్కరణలకు గుర్తింపుగా 60కు పైగా అవార్డులను సదస్సులో అందజేశారు. డైరెక్టర్ డా. కె. లక్ష్మీ ప్రసాద్ మాట్లాడుతూ.. పరిశోధనలో నూతన ఆలోచనలను ప్రోత్సహించడమే వామ్స్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రిన్సిపాల్ డా. సంజయ్ దూబే మాట్లాడుతూ వామ్స్ ద్వారా బీవీఆర్ఐటీకి అంతర్జాతీయ గుర్తింపు మరింత పెరిగిందన్నారు. జాతీయ, అంతర్జాతీయ శాస్త్రవేత్తలు, పరిశ్రమ నిపుణులు, ఇస్రో ప్రతినిధులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్న ఈ సదస్సు విజయవంతంగా ముగియగా, నిర్వహణలో బీవీఆర్ఐటీ యాజమాన్యం, అధ్యాపక బృందం, విద్యార్థి వాలంటీర్లు, పరిపాలనా సిబ్బంది కీలక పాత్ర పోషించారు.






# చలో భువనగిరి సమరభేరి సభను విజయవంతం చేయండి

బహుజన హక్కుల సాధనకు సభ

మైలురాయి కావాలి: రమేష్ యాదవ్

**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూన్ 13:** జూలై 5న భువనగిరిలో నిర్వహించనున్న "చలో భువనగిరి సమరభేరి సభ"ను విజయవంతం చేయాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కార్యదర్శి రమేష్ యాదవ్ పిలుపునిచ్చారు. శనివారం సంగారెడ్డిలో జిల్లా అధ్యక్షుడు రవి నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమరభేరి సభ సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సభ విజయవంతానికి ఈ నెల 14న సంగారెడ్డి జిల్లాలోని బీసీ, మైనార్టీ, ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులను కలిసి ఆహ్వానించనున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామం, ప్రతి మండలం, ప్రతి నియోజకవర్గం నుంచి భారీ సంఖ్యలో ప్రజలు తరలివచ్చి భువనగిరి సమరభేరి సభను చారిత్రాత్మక విజయంగా నిలపాలని కోరారు. బహుజన వర్గాల హక్కుల సాధన, సామాజిక న్యాయం కోసం ఈ సభ ఒక మైలురాయిగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు ప్రేమలత, మైనారిటీ జిల్లా అధ్యక్షుడు నవాజ్, మునిపల్లి మండల అధ్యక్షుడు ఇసుబ్, రాయికోడ్ మండల అధ్యక్షుడు అంజయ్య యాదవ్, సదాశివపేట మండల నాయకుడు శంకర్, నరేష్, తబరేజ్ తదితరులు పాల్గొన్నారు.

# మేదరి కులానికి డి.ఎన్.టి గుర్తింపు

తెలంగాణ మేదరి మహేంద్ర సంఘం హర్షం



**క్రైమ్ మిర్రర్ ఖమ్మం జూన్ 13 :** తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన జి.ఓ.ఎంఎస్.నెం. 10 ద్వారా మేదరి(మహేంద్ర) కులాన్ని డీనోటిఫైడ్, నోమాడిక్, సెమీ-నోమాడిక్ (డి.ఎన్.టి) కమ్యూనిటీల జాబితాలో అధికారికంగా చేర్చినందుకు తెలంగాణ మేదరి మహేంద్ర సంఘం హర్షం వ్యక్తం చేసింది. ప్రభుత్వ ఉత్తర్వులో గ్రూప్-ఏ, సీరియల్ నంబర్ 14 వద్ద మేదరి(మహేంద్ర) పేరును చేర్చినట్లు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చందా వాసు తెలిపారు. ఈ నిర్ణయం మేదరి మహేంద్ర సమాజ అభ్యున్నతికి చారిత్రాత్మక మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ గుర్తింపుతో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సీడ్ పథకం సహా డీనోటిఫైడ్, నోమాడిక్, సెమీ-నోమాడిక్ కమ్యూనిటీల కోసం అమలవుతున్న వివిధ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందే అవకాశం కలుగుతుందని తెలిపారు. అలాగే విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల్లో ప్రత్యేక అవకాశాలు లభించడంతో పాటు సామాజిక, ఆర్థిక సాధికారతకు కొత్త మార్గాలు తెరుచుకుంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ విజయానికి తెలంగాణ మేదరి మహేంద్ర సంఘం చేపట్టిన నిరంతర పోరాటం, ప్రభుత్వానికి చేసిన విజ్ఞప్తులు, సమాజ ప్రతినిధులు కృషి కారణమని సంఘం నాయకులు పేర్కొన్నారు. మేదరి మహేంద్ర సమాజ సమగ్ర అభివృద్ధి కోసం సంఘం భవిష్యత్తులోనూ కృషి కొనసాగిస్తుందని (డిఎన్‌టీ)కి కృషిచేసిన రాష్ట్ర నాయకులకు ధన్యవాదాలు తెలిపిన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చందా వాసు

# చౌటుప్పల్ మున్సిపాలిటీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

-చైర్ పర్సన్ మోగుదాల పవని రమేష్ గౌడ్



**చౌటుప్పల్, జూన్ 13,క్రైమ్ మిర్రర్:** భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నందున ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ తెలిపారు. చౌటుప్పల్ మున్సిపాలిటీలోని విద్యుత్ స్తంభాలు, చెట్లు, అకాల వర్షానికి కూలిపోయే ప్రమాదం ఉంది కావున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వార్డుల్లో విద్యుత్ స్తంభాలు ,చెట్లు గాని కూలిపోయినచో స్థానిక కౌన్సిలర్లు మున్సిపాలిటీ కమిషనర్ కి తెలియజేసి సిబ్బంది సహాయంతో తక్షణ సహాయం పొందాలని సూచించారు. తప్పనిసరి అయితే తప్ప ఎవరూ ఇళ్ల నుంచి బయటకు వెళ్లొద్దని సూచించారు. అన్ని శాఖల అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ అప్రమత్తంగా ఉండాలని చైర్మన్ సూచించారు.

# విద్యుత్ వైర్ తెగిపడి ఖప్రాయపల్లి గ్రామంలో బర్రె మృతి



**ఆత్మకూరు(ఎం),జూన్13/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం ఖప్రాయపల్లి గ్రామంలో శనివారం రోజు వీచిన బలమైన ఈదురు గాలుల కారణంగా విద్యుత్ వైర్ తెగి కింద పడింది. ఈ ఘటనలో రైతు దేవినేని వెంకన్నకు చెందిన బర్రె విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందింది.మృతి చెందిన బర్రె విలువ సుమారు రూ.70,000 వేల వరకు ఉంటుందని రైతు దేవినేని వెంకన్న తెలిపారు. ఈ ఘటనతో తనకు తీవ్ర ఆర్థిక నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు.సంబంధిత అధికారులు ఘటనను పరిశీలించి, రైతుకు తగిన నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. రైతులు, ప్రజలు విద్యుత్ తీగలు కింద పడిన సందర్భాల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.



# రక్తదానం చేయండి ప్రాణదాతలుగా నిలువండి..

**నేడు ప్రపంచ రక్తదాన దినోత్సవం**

**కరీంనగర్, జూన్ 13(క్రైమ్ మిర్రర్):** ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తూ.... సామాజిక సేవ కార్యక్రమాలతో ఆదర్శంగా నిలుస్తూ 55 సార్లు రక్తదానం చేసి 8000 మంది ప్రాణాలను కాపాడిన రక్తదాత గాలిపెల్లి కుమార్ యువతకు స్ఫూర్తి ఆదర్శప్రాయుడు కరీంనగర్ బొమ్మకల్ కి చెందిన గాలిపెల్లి అంజమ్మ దుర్గయ్య కుమారుడు గాలిపెల్లి కుమార్ ప్రార్థించే పెదవులు కన్నా సాయం చేసే చేతులు మిన్న అన్న పెద్దల మాటలను కుమార్ అక్షర సత్యం చేసిన గాలిపెల్లి కమార్ అభినందనీయుడు, ఆదర్శప్రాయుడు ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తూ సామాజిక సేవ కార్యక్రమాలతో ఆదర్శంగా నిలుస్తున్నారు గాలిపెల్లి కుమార్.. ప్రాణాపాయ స్థితుల్లో కొట్టుమిట్టా డుతున్న అనేక మందికి రక్త దానం చేస్తూ చేయిస్తూ తన మిత్రులతో తోటి వారితో చేయిస్తూ ఎందరో ప్రాణాలు నిలుపుతున్నాడు. ఇప్పటికి 55 సార్లు రక్తదానం చేసిన మెగా బ్లడ్ డోనర్ గాలిపల్లి కుమార్ఒక్క ఫోన్ కాల్తో ఎక్కడ ఉన్నా రక్త దానం చేస్తూ చేయిస్తూ ఇప్పటి వరకు 8000 మంది ప్రాణాలు కాపాడాడు. రక్త దాన చేతన్య యుద్ధం లో నేను సైతం అంటూ ప్రతి ఇంటిలో రక్త దాతను తయారు చేసే లక్ష్యంగాముందుకు సాగుతున్నాడు. 120 మందికి పైగా కోవిడ్ వాళ్లకు ప్లాస్మా అందించి ప్రాణాలు కాపాడారు. చిరంజీవి అక్సిజన్ బ్యాంక్ ద్వారా 150 మందికి ఉచితంగా ఆక్సిజన్ అందించి ప్రాణాలు కాపాడారు కుమార్. కోవిడ్ నమయంలో కరీంనగర్ లో అన్న దానము చేసి అన్నార్తుల ఆకలి తీర్చాడు గాలిపల్లి కుమార్ గత 14 సంవత్సరాలుగా రక్తదాన చైతన్య యుద్ధంలో నేను సైతం అంటు బ్లడ్ డోనార్, బ్లడ్ మోటివేటర్గా గుర్తింపు తెచ్చుకున్నారు. 10వ తరగతి నుండి సామాజిక సేవచేస్తూ గ్రామ స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు ఇప్పటి వరకు 55 సార్లు రక్తదానం చేశాను. ప్రత్యక్షంగా, పరోక్షంగా వాట్సప్, ఫేస్బుక్, ట్విట్టర్, ఇంస్టాగ్రామ్ సామాజిక మాధ్యమాల ద్వారా 12,000 మందికి పైగా రక్తదానంపై అవగాహన కల్పించారు. అత్యవసర సమయంలో ఉన్న వారికి ఇప్పటి వరకు 7,500 మందికి రక్తం అందించారు. తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం ఇప్పటి వరకు 60 రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేశారు. కోవిడ్-19 లాక్డౌన్ సమయంలో ప్లాస్మాదానంపై అవగాహన కల్పించి 60మందితో ప్లాస్మాదానం చేపించారు. ఆరోగ్యంగా ఉన్న 18-60 సంవత్సరాలు మధ్య వయసు ఉన్న స్త్రీ, పురుషులు స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని కుమార్ కోరారు. నాకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను, రక్తదాతలందరికీ ప్రపంచ రక్త దాన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.





# తెలుగును సరళతరం చేస్తే తెలుగు కలకాలం నిలుస్తుంది

తెలుగు సులభతరం "లిపి" సృష్టికర్త
చంద్రగిరి వెంకటేశ్వర్లు ఎంపిపిఎస్ బస్వాపురం

**క్రైమ్ మిర్రర్ ఖమ్మం జూన్ 13 :** తెలుగును సరళతరం చేస్తే తెలుగు కలకాలం నిలుస్తుందని, అటువంటి తెలుగును మరింత అర్థవంతంగా సులభతరంగా చేసి ప్రపంచానికి తెలియజేసేందుకు తన వంతు పాత్రగా తెలుగును సరళతరం చేసేందుకు "లిపి" ని కనుగొన్నట్లు ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలం ఎంపిపిఎస్ బస్వాపురం కు చెందిన ఉపాధ్యాయుడు చంద్రగిరి వెంకటేశ్వర్లు వెల్లడించారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఇసుక దిబ్బలపైన, తాళపత్ర గ్రంథములపై, శిల్పాలపైన చెక్కిన ప్రతి సందర్భంలోనూ మన పూర్వీకులు "లిపి" సరళతకు చోటు కల్పిస్తూ వచ్చారు. అలా రేపటి డిజిటల్ యుగపు అవసరాలకు అనుగుణంగా అక్షరాలను సంస్కరిస్తే అనే ఆలోచనతో తెలుగు భాషను తరళతరం చేయడం ద్వారా ఇప్పటి తరం తెలుగును నేర్చుకునేలా చేస్తే తెలుగు వెలుగు ఎప్పటికీ బ్రతికి ఉంటుందని అన్నారు. ప్రస్తుతం విద్యార్థి దశలో ఉన్న వారు తెలుగును నేర్చుకోవడంలో ఎన్ని ఇబ్బందులు పడుచున్నారో మనం గమనిస్తున్నామని, ఇంగ్లీషు భాషను నేర్చుకున్నంత త్వరగా తెలుగును నేర్చుకోవడంలో విఫలం చెందుతున్నారని, దీనికి అతి పెద్ద కారణం ఒత్తులు. ఒత్తులకు ఎటువంటి ప్రాధాన్యత లేకున్నా, ఆ ఒత్తులను గుర్తు పెట్టుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ దశలో ఒత్తులను ఉపాక్షర సహిత, హంసగీత ఆధారంగా సంస్కరిస్తే మన తెలుగు మరింత వికసిస్తుందని, శ్రీశ్రీ స్ఫూర్తిగా ముత్యాల్లాంటి తెలుగక్షరాలంటూ లిపి మీద లేనిపోని సెంటిమెంట్ పెట్టుకోవడం మాని, దాన్ని సంస్కరించినట్లయితే తన నిశ్చిత అభిప్రాయంగా ఆయన ప్రపంచ తెలుగు మహాసభ వారు ఈ విషయమై ఆలోచించడం మంచిదని "అనంతం" (1975 సం॥లో) అనే పుస్తకంలో 196వ పేజీలో ఉటంకించారని గుర్తు చేశారు. దీనిని బట్టి మనం అర్థం చేసుకోవలసింది తెలుగు లిపిని సంస్కరిస్తే కలకాలం తెలుగును భావతరాల వారు సైతం ఆస్వాదిస్తారని, ప్రస్తుతం ఎవ్వరూ తెలుగంకెలను రాసే పరిస్థితిలో లేరాని ,వాటి జాడ దాదాపుగా కనుమరుగై పోయింది. ఈ దుస్థితి తెలుగు లిపికి రాకుండా ఉండాలన్నదే మన అభిప్రాయం అన్నారు. ఒత్తులను ఎలా సంస్కరించవచ్చు అనే దానిపై వివిధ కోణాల్లో తెలుగు లిపిపై దాదాపు 11 సంవత్సరాలుగా కృషి చేసి కొన్ని సవరణలను ప్రతిపాదించడం జరిగింది. దీనిపై ఉస్మానియా యూనివర్సిటీ, రవీంద్రభారతి, శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ, ఆంధ్రా యూనివర్సిటీలలో జరిగిన పలు చర్చా కార్యక్రమాలలో పాల్గొని చర్చించడం జరిగింది. దీనికి పలువురు విద్యావేత్తలు, భాషాపండితులు, మేధావులు నన్ను ప్రశంసించడం జరిగింది. కానీ తెలుగు లిపి సంస్కరణకు మరింత ప్రచారం కల్పించాలని, భావితరాలు తెలుగు లిపికి ప్రాధాన్యం ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ముందుకు వచ్చానని తెలిపారు. తెలుగు ను బతికించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.



## పలు సమస్యలపై ఎమ్మెల్యే వివేకానంద గౌడ్, మాజీ కార్పొరేటర్ జగన్ పర్యటన



త్రాగునీరు, డ్రైనేజీ, చిరు వ్యాపారుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశం

**కుత్బుల్లాపూర్, జూన్ 13 (క్రైమ్ మిర్రర్)** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం, జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప (ఆర్జీకే) సదాయంలో నెలకొన్న పలు సమస్యలపై స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్, స్థానిక మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ శనివారం కాలనీలో పర్యటించారు. కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ధర్మారపు అంజయ్య, ప్రధాన కార్యదర్శి భూపతి రెడ్డి, కాలనీ నాయకులు, స్థానిక ప్రజలతో కలిసి సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు ప్రధానంగా త్రాగునీటి సరఫరాలో ఎదురవుతున్న ఇబ్బందులు, డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడం వల్ల ఏర్పడుతున్న సమస్యలు, అలాగే జీవనోపాధి కోసం ఏర్పాటు చేసుకున్న చిరు వ్యాపారుల షాపుల తొలగింపు, సంక్షేమ సంఘం భవన నిర్మాణం,రోడ్లు తదితర అంశాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల నుంచి వివరాలు తెలుసుకున్న ఎమ్మెల్యే, మాజీ కార్పొరేటర్ సంబంధిత అధికారులతో కలిసి కాలనీలో పర్యటించి సమస్యాత్మక ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ మాట్లాడుతూ ప్రజలకు మౌలిక వసతుల విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. త్రాగునీటి కొరత, డ్రైనేజీ సమస్యలను అత్యవసరంగా పరిష్కరించి కాలనీ ప్రజలకు ఉపశమనం కల్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రజల సంక్షేమం విషయంలో నిర్లక్ష్యం సహించబోమని స్పష్టం చేశారు. చిరు వ్యాపారుల సమస్యపై స్పందించిన ఎమ్మెల్యే, ఉపాధి కోసం చిన్న చిన్న షాపులు నిర్వహిస్తున్న వ్యాపారులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా వారి జీవనోపాధి దెబ్బతినకుండా పరిష్కారం చూపాలని కోరారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ త్రాగునీరు, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపడతామని, అలాగే చిరు వ్యాపారుల సమస్యను సానుకూలంగా పరిశీలించి వారికి ఇబ్బందులు కలగకుండా చూడటానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, మహిళలు, చిరు వ్యాపారులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి రెండు ప్రాణాలు బలి

సురక్షిత ప్రాంతానికి తరలించేందుకు సందీప్ (45), అతని కూతురు ప్రీతిక (17) బయటకు వచ్చారు. అయితే తెగి పడిన విద్యుత్ తీగలు తగలడంతో ఇద్దరూ అక్కడికక్కడే మృతి చెందారు. స్థానికులు గమనించి పోలీసులకు, విద్యుత్ శాఖకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న అల్వాల్ పోలీసులు మృతదేహాలను గాంధీ ఆస్పత్రికి తరలించారు.

**అధికారులపై స్థానికుల ఆగ్రహం**

వర్షం పడిన వెంటనే లైన్లను పరిశీలించకుండా తెగిపడిన తీగలపై విద్యుత్ సరఫరా నిలిపివేయకుండా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని కాలనీవాసులు మండిపడ్డారు. శిథిలావస్థలో ఉన్న చెట్లను ముందే తొలగించి ఉంటే ఈ ప్రమాదం జరిగేది కాదని ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ప్రకటించి ఆ దుకోవాలని కోరారు. బాధ్యులైన విద్యు త్ అధికారులను వెంటనే సస్పెం డ్ చేయాలని స్థానికులు డిమాండ్ చేశారు.

# ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా 100 అడుగుల రహదారి విస్తరణ

- ట్రాఫిక్ రహిత సమాజం కోసం రాజీ లేని కృషి చేస్తాం.. నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండదు
- ఉషముల్లపూడి కమాన్--గాజులరామారం మార్గంలో పనుల వేగం పెంచాలని అధికారులకు పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ఆదేశం

**కూకట్ పల్లి, జూన్ 13 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఉషముల్లపూడి కమాన్–గాజులరామారం ప్రధాన రహదారి విస్తరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. వయా ఎల్లమ్మబండ మార్గంలో చేపట్టిన 100 అడుగుల రహదారి విస్తరణ పనులను పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ, ఆల్విన్ కాలనీ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనుల పురోగతిని సమీక్షించి, వివిధ శాఖల అధికారులకు పలు కీలక సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ, ఉషముల్లపూడి కమాన్ నుంచి గాజులరామారం వరకు ఎల్లమ్మబండ మార్గంలో ప్రతిరోజూ తీవ్రమైన ట్రాఫిక్ సమస్య నెలకొని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు 100 అడుగుల రహదారి విస్తరణ పనులను ప్రభుత్వం చేపట్టిందన్నారు. గతంలో తానే స్వయంగా అధికారులతో కలిసి ఉషముల్లపూడి కమాన్ నుంచి సిక్కుల బస్తీ వరకు పాదయాత్ర నిర్వహించి, రహదారి విస్తరణకు ఉన్న అడ్డంకులను గుర్తించి పరిష్కార మార్గాలను సూచించిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రస్తుతం పనులకు ఆటంకంగా ఉన్న సమస్యలను దశలవారీగా తొలగిస్తూ ప్రణాళికా బద్ధంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు.

**అడ్డంకుల తొలగింపు -యుద్ధప్రాతిపదికన పనులు**

రహదారి మధ్యలో ఉన్న భారీ బండరాళ్ల తొలగింపు, విద్యుత్ స్తంభాల స్థానభ్రంశం, చెట్ల కొమ్మల తొలగింపు వంటి పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయని గాంధీ తెలిపారు. రహదారి విస్తరణ




సమయంలో దెబ్బతిన్న మంచినీటి పైప్‌లైన్లను వెంటనే పునరుద్ధరించే చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. పనులు చేపడుతున్న సమయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించారు. పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు త్వరలోనే అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.

**అభివృద్ధి పనుల నాణ్యతలో రాజీ లేదు**

రహదారి నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని, ఎక్కడా రాజీ పడకూడదని పీఏసీ చైర్మన్ స్పష్టం చేశారు. ప్రజల డబ్బుతో చేపడుతున్న అభివృద్ధి పనులు దీర్ఘకాలం మన్నికగా ఉండేలా నిర్మించాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా రహదారి డివైడర్ల మధ్య సుందరీకరణ పనులు చేపట్టి, రహదారిని ఆధునికంగా తీర్చిదిద్దాలని సూచించారు. రహదారి పక్కన ఉన్న విద్యుత్ స్తంభాలను వేగంగా తరలించి పనులకు ఆటంకాలు తొలగించాలని చెప్పారు.

**సమయం -ఇంధనం ఆదా**

100 అడుగుల విస్తృత రహదారి అందుబాటులోకి వస్తే ట్రాఫిక్ సమస్య గణనీయంగా తగ్గడమే కాకుండా ప్రజల సమయం, ఇంధనం కూడా ఆదా అవుతుందని గాంధీ పేర్కొన్నారు. ప్రజలకు సౌకర్యవంతమైన, వేగవంతమైన రవాణా వ్యవస్థ అందించడమే లక్ష్యమని చెప్పారు. "ట్రాఫిక్ రహిత, సుఖవంతమైన, మెరుగైన రవాణా సౌకర్యాల కల్పన కోసం శాయశక్తులా కృషి చేస్తాను. ప్రజలకు ఏ చిన్న సమస్య వచ్చినా నా దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తాను" అని ఆయన హామీ ఇచ్చారు.

**శేరిలింగంపల్లి అభివృద్ధే లక్ష్యం**

శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉన్నానని, ప్రజలకు అన్ని వేళలా అందుబాటులో ఉంటూ మౌలిక వసతుల కల్పనలో తనవంతు బాధ్యత నిర్వర్తిస్తానని ఆరెకపూడి గాంధీ పునరుద్ఘాటించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

**ఉషముల్లపూడి కమాన్-గాజులరామారం మార్గంలో 100 అడుగుల రహదారి విస్తరణ**

ఎల్లమ్మబండలో ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం లక్ష్యం, విద్యుత్ స్తంభాల స్థానభ్రంశం, బండరాళ్ల తొలగింపు వేగవంతం చేయాలని అన్నారు.

**దెబ్బతిన్న మంచినీటి పైప్‌లైన్ పునరుద్ధరణ**

నాణ్యతలో రాజీ లేకుండా యుద్ధప్రాతిపదికన పనులు సమయం, ఇంధనం ఆదా చేసే ఆధునిక రహదారి నిర్మాణం చేపట్టాలని, శేరిలింగంపల్లి అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని